ఉత్సవాలకు ముస్తాబు

16 నుంచి హజరత్ జహంగీర్‌పీర్ దర్గా ఉర్సు

- మూడు రోజులపాటు నిర్వహణ
- పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

7



లింగంధనలో నేటి నుంచి ఉర్సు



కేశంపేట, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లింగంధన గ్రామంలో మంగళవారం నుంచి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గ్రామస్తుల సహకారంతో దర్గా ముతావలి నసీన్ మహ్మద్ మౌలానా ఖాద్రి ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఉసూల్ షరీఫ్, బుధవారం సంధల్, గురువారం చిరాగ్‌తో ఉత్సవాలు ముగియనున్నట్లు సజ్జతా నసీన్ మమ్మద్ మౌలానా ఖాద్రి తెలిపారు.





ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి సందడి మొదలైంది. బంధువులు, స్నేహితుల కలయికతో పట్టణాలు, పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. భోగి మంటలు, లోగిళ్లలో రంగవల్లులు, పిండి వంటల ఘుమఘుమలు, గాలి పటాల ఎగరవేతలు, డూడూ బసవన్నల ఆటపాటలు, హరిదాసుల కీర్తనలతో ఊరూవాడ సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. పండగ నేపథ్యంలో ఆడపడుచులు, కొత్త అల్లుళ్ల రాకతో ప్రతీ ఇంటా సందడి నెలకొంది. మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ నేపథ్యంలో కుటుంబ సమేతంగా విందు వినోదాల్లో మునిగి తేలనున్నారు.



జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు



సంక్రాంతి పండగను పురస్కరించుకుని కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ఏడాది పొడవునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని ఆకాంక్షించారు.

కలెక్టర్ సి.నారాయణరెడ్డి



శంకర్‌పల్లిలో...

సంబురాల సంక్రాంతి



ముగ్గులకు రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు



ఆమనగల్లులో జోరుగా పతంగుల విక్రయం



శంకర్‌పల్లిలో...

మూడు రోజులు పండగ సందడి

భోగి మంటలతో మొదలైన వేడుకలు.. నేడు సంక్రాంతి, రేపు కనుమ

బంధుమిత్రుల కలయికతో ప్రారంభమైన కోలాహలం

ఇంటింటా పిండి వంటల ఘుమఘుమలు

రంగారెడ్డి అర్బన్/ ఆమనగల్లు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. సోమవారం భోగి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నేడు సంక్రాంతి, రేపు కనుమ జరుపుకునేందుకు పట్టణాలు, పల్లెలు సిద్ధమయ్యాయి. ఇతర ప్రాంతాల్లో ఉండే చాలామంది ఇప్పటికే సొంతూళ్లకు చేరుకున్నారు. బంధుమిత్రుల కలయికతో గ్రామాల్లో సంక్రాంతి సందడి ప్రారంభమైంది. ఇంటి లోగిళ్లలో అందమైన ముగ్గులు, బొమ్మల కొలువులు, డూడూ బసవన్నలు, హరిదాసుల రాకపోకలతో ఊరూవాడా సందడిగా మారింది. చిన్నారులు గాలి పటాలు ఎగరవేస్తూ హుషారుగా గడుపుతున్నారు. పిండి వంటలు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు.

ఘనంగా భోగి సంబరాలు

సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం భోగి మంటలతో సంబరాలు చేసుకున్నారు. తెల్లవారుజామునే ఇళ్లలో ఉన్న పాత వస్తువులను ఒకదగ్గర చేర్చి భోగి మంటలు వేశారు. పాత అలవాట్లకు స్వస్తి పలికి కొత్తదనాన్ని, సరికొత్త ఆలోచనలు కోరుకుంటూ భోగితో సంక్రాంతికి స్వాగతం పలికారు. భోగి మంటల్లో కాగిన

మిగతా 8వ పేజీలో...



కడ్తాల్ : మైసిగండిలో భోగి మంటలు

కనుల పండువగా కల్యాణం

- వైభవంగా గోదారంగనాథ స్వామివారి పరిణయం

ఆమనగల్లు , జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులోని వేంకటగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గోదారంగనాథ స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు గూడ కృష్ణమాచార్యులు, అర్చకులు అనిల్ జోషి, నిహాల్ జోషి, రాధాకృష్ణ శర్మ, వెంకటాచార్యులు, వరదరాజన్ పాల్గొన్నారు.

తలకొండపల్లి : మండల పరిధి దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లట్టుపల్లి రాజ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, ఈవో స్నేహిలత, మాజీ సర్పంచ్ కాడెమోని శ్రీశైలం, ఆంజనేయులు, నర్సింహ్మా, సత్తయ్య, అర్చకులు గోపాలచార్యులు, రామాచార్యులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ అర్బన్ : గోదాదేవి రంగనాథ స్వామి రథోత్సవం

మొయినాబాద్ రూరల్ : చిలుకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయం వెనుకఉన్న అద్దాల మహల్‌లో జరిగిన వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్. రంగరాజన్ సమక్షంలో జరిగిన పరిణయ వేడుకలో గోపాలకృష్ణ పంతులు, పవన్ పాల్గొన్నారు.

షాద్‌నగర్ అర్బన్ : షాద్‌నగర్ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో ప్రధాన పూజారి శ్రీనివాసాచార్యుల బృందం ఈ తంతును నిర్వహించారు. అనంతరం గర్భగుడి చుట్టూ స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగించారు. పలబట్ల బాల్‌రాజ్ గుప్త, పరిగి సాయిశ్వర్‌రెడ్డి, ఒగ్గు కిషోర్, రాచమల్ల కృష్ణయ్య, కానుగు రాంభూపాల్, వేముల బాల్‌రాజ్, గజ్జల వినోద్, నూరిశెట్టి నర్సింహులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో కనుల పండువగా గోదారంగనాథ స్వామి కల్యాణం



చిలుకూరులో బాలాజీ ఆలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు రంగరాజన్ తదితరులు

శిల్ప సంపదను పరిరక్షించాలి

పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): వికారాబాదు జిల్లా, పూడూరు మండలం, శంకర్‌పల్లి, కంకల్ గ్రామాల్లో దాదాపు 50కి పైగా చారిత్రక శిల్పాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కంకల్ గ్రామంలోని గణేశాలయం, శివాలయంతోపాటు పలు ప్రాంతాల్లో బాదామీ చాళుక్య, రాష్ట్రకూట, కల్యాణీచాళుక్య కాకతీయుల కాలపు అపురూప శిల్పాలను గుర్తించామన్నారు. బాదామీ చాళుక్య కాలపు (క్రీ.శ. 8వ శతాబ్ది) నిలువెత్తు గణేశ, నంది శిల్పాలు, రాష్ట్రకూటుల కాలపు జైన పార్శ్వనాథ, మహావీర, యక్ష, యక్షిణీ శిల్పాలు, కళ్యాణీచాళుక్యుల కాలపు నాగదేవతలు, కాకతీయుల కాలపు సప్తమాతృక, శత్రు సంహారంలో ప్రాణాలొదిన వీరుల శిల్పాలతోపాటు పలు శాసనాలు నాశనం అవుతున్నాయన్నారు. అంతేకాకుండా మసీదు వెనుక వైపునున్న పార్శ్వనాథుడు, యక్ష, యక్షిణీ శిల్పాలు, గ్రామం మధ్యలోనూ, చివర చింత చెట్టు కింద ఉన్న వర్ధమానమహావీరుని విగ్రహాలు రాష్ట్రకూటుల శిల్పశైలికి అద్దం పడుతున్నాయన్నారు. రంగారెడ్డి జిల్లాలోని చిలుకూరు, వికారాబాదు జిల్లాలోని ఎల్లకొండతో పాటు కంకల్ కూడ వెయ్యేళ్ల క్రితం దిగంబర జైనక్షేత్రమని ఈ శిల్పాలు రుజువు చేస్తున్నాయన్నారు. జైన, శైవ శాఖలకు చెందిన అరుదైన శిల్పాలున్న కొంకల్ గ్రామాన్ని హెరిటేజ్ విలేజ్‌గా ప్రకటించి, శిల్ప సంపదను కాపాడాలని జిల్లా యంత్రాగానికి శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన గట్టుపల్లి మల్లేశ్, నీరటి రాములు, చిన్నికృష్ణ, పూజారి పాల్గొన్నారు.

ఫార్మాసిటీ ప్లాట్లను అమ్ముకోవద్దు

ఎమ్మెల్యే సబితారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫార్మసిటీకి భూములు ఇచ్చిన కందుకూరు, యాచారం మండలాల రైతులు పరిహారం కింద మీర్కాన్‌పేటలో ఇచ్చిన 121 గజాల ప్లాట్లను అమ్ముకోవద్దని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి సూచించారు. ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయమాటలు నమ్మి తక్కువ ధరకే ప్లాట్లు అమ్ముకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఆ ప్లాట్లకు వచ్చే ఐదేళ్లలో మంచి ధర పలుకుతుందని తెలిపారు. సోమవారం అమెజాన్ డాటా కేంద్రం ప్రతినిధులు మీర్కాన్‌పేటలో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కు, తాగునీటి శుద్ధి కేంద్రంతో పాటు అంగన్‌వాడీ, డ్వాక్రా, గ్రంథాలయ, పీహెచ్‌సీ భవనాల మరమ్మతు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మీర్కాన్‌పేట, షాబాద్‌లో ఏర్పాటు చేసిన అమెజాన్ డాటా కేంద్రం ప్రతినిధులు జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు అభినందనీయమని అన్నారు. కోట్లాది నిధులతో మీర్కాన్‌పేట, బేగరికంచ, నేదునూరు, కొత్తూరు, తదితర గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు గుర్తు చేశారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా

మీర్కాన్‌పేటలో కోట్ల విలువ చేసే పలు అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమానికి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ప్రత్యేక అధికారి సతీష్‌రెడ్డిలు గైర్హాజరు కావడం ఏమిటని ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. వారికి రాజకీయాలు సంబంధం లేదని పంచాయతీ పాలక వర్గం వచ్చే వరకు అభివృద్ధి పనుల పర్యవేక్షణ వారిపైనే ఉందని గుర్తు చేశారు. వారి గైరాజరుపై స్థానిక నేతలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేయాలని, తాను కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అమెజాన్ డాటా కేంద్రం ప్రతినిధులు సెర్జియోలొరెయిరో, డేటా సెంటర్ డైరక్టరు సాజీ పికే, ఇండియా డేటా సెంటర్ ఆపరేషన్స్ డైరక్టరు ఆదిత్యాచౌదరి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ డి.చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, కాకి రాములు, ఇందిర, సురేష్, మాజీ ఎంపీటీసీలు బి.జ్యోతి, కాకి ఇందిర, బి.నరేందర్ గౌడ్, డి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి శుభాకాంక్షలతో
నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజా విశ్వాసం కోల్పోయిందని వ్యాఖ్యానించారు. కడ్తాల మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను, మాజీ సర్పంచ్‌ల కు రావాల్సిన పెండింగ్ బిల్లులపై పోరాడాలని కోరారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల భ్రమలు తొలిగాయని, ప్రభుత్వ విధానాలతో పేదలకు పండుగల సంతోషం కూడ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రైతు భరోసా సాయ మందక, ధరలు పెరిగి రైతు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు మూడ అశోక్, సిద్దిగారి దాసు, రాయకంటి సురేశ్ ఉన్నారు.

ధర లేక పశువులకు మేతగా..



మర్పల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు కిలో వంద రూపాయలకు పైగా పలికిన టమాట ధర ప్రస్తుతం రూ.5 కూడా పలకడం లేదు. పండగ సమయంలో టమాట ధరకు కాస్తో కూస్తో ధర ఉంటుందని ఆశించినా టమాట రైతులకు నిరాశే మిగిలింది. టమాటాలు తెంచితే కనీసం కూళ్లు కూడా రావడం లేదంటూ పంటను పశువులకు మేతగా పెడుతున్నారు. మర్పల్లి మండలంలో దాదాపు 2 వేల ఎకరాలకుపైగా టమాట పంటను సాగు చేస్తున్నారు. దిగుబడి భారీగా ఉన్నా ధర లేకపోవడంతో పెట్టుబడిని నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పాంబండ దేవాలయంలో శివమాల ధరించిన భక్తులు

పాంబండ ఆలయంలో శివమాల ధారణ

కులకచర్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ ఆలయంలో భక్తులు శివమాల దరించారు. సోమవారం పౌర్ణమి కావడంతో ఆయా గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు శివమాల ధరించారు. భక్తులకు అర్చకులు పాండు శర్మ మాలలు వేశారు. 41రోజుల పాటు దీక్షలు చేసి శ్రీశైలం వెళ్లి మల్లికార్జునస్వామిని దర్శించుకుంటామని వారు తెలిపారు.



శ్రీనివాస్‌కు చెక్కు అందజేస్తున్న భాస్కర్‌గౌడ్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దోమ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయినాపూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.41వేల చెక్కును డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌గౌడ్ సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, బోయిని రఘు, విజయ్, భాస్కర్, మేకల ప్రసాద్, గొల్ల వెంకట్రాములు, ఎ.రాములు, పి.రాములు, మేకల యాదయ్య, మేకల శ్రీను, మేకల రమేశ్, బోయిని నర్సింహులు, బోయిని యాదయ్య, మేకల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఊరడమ్మ బోనాలు



మర్పల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దామస్తపూర్ గ్రామంలో గ్రామ దేవత ఊరడమ్మ బోనాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ప్రతీరోజు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఏటా సంక్రాంతి పండగకు ముందు బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సంక్రాంతి పండగతో పాటు బోనాల పండగను నిర్వహించనున్నట్లు తెలిపారు.



సంఘం సభ్యులకు విరాళం అందజేసిన స్టాంప్ వెండర్ అశోక్ కుమార్

వీరశైవ బసవ భవన్ నిర్మాణానికి విరాళం

వికారాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): వీరశైవ బసవ భవన్ నిర్మాణానికి స్టాంప్ వెండర్ అశోక్ కుమార్ సోమవారం సంఘం సభ్యులకు రూ.1,11,160 నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

యాదాద్రిలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ పూజలు



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆశీర్వచనం ఇస్తున్న అర్చకులు

వికారాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామిని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. గోదా కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి, అధికారులు, అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో పాంబండ గిరి ప్రదక్షిణ



పాంబండ గిరి ప్రదక్షిణలో భక్తులు

కులకచర్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ పాంబండ శివనామస్మరణతో మారుమోగింది. గిరి ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతీ నెల పౌర్ణమి రోజు హిందూ బంధువుల ఆధ్వర్యంలో గత 25 నెలలుగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన పాంబండ శ్రీ రామలింగేశ్వరస్వామి గిరి ప్రదక్షిణలో వేలాది మంది పాల్గొన్నారు. మండల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాది తరలివచ్చారు. భక్తులకు అర్చకులు పాండు శర్మ స్వామి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిజిస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కోట్ల షైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య, నిర్వాహకులు టీచర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

కొడంగల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు సోదరులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించేందుకు కృషిచేయాలని రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన మున్నూర్ కాపుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ఆధ్యాత్మిక వేత్త, ప్రముఖ కవి భాస్కరయోగి మాట్లాడుతూ.. మున్నూరు కాపులు సమష్టిగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్, ప్రకాశ్, నాగరాజు, సత్యనారాయణ, పెంటయ్య, వెంకటయ్య, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, మల్లయ్య, నర్సిరెడ్డి, కానుకుర్తి రమేశ్, కిష్టప్ప, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



క్రీడాకారులతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సమానమేనని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండవెల్కిచర్లలో సోమవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్లవర్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డిల స్మారకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను, రాంనగర్ గ్రామ పరిధిలోని సూర్యనాయక్ తండాలో తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ పరిధిలో గల పాంబండ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. కులకచర్ల నుంచి దాదాపూర్‌కు డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ షైపాల్‌రెడ్డి, ఎంఈవో హరిశ్చందర్, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, నాయకులు రవినాయక్, స్థానికులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న తాండూరు డివిజన్ నాయకులు

తాండూరు రూరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎదుట ఒగ్గు డోలు ప్రదర్శన ఇచ్చిన తాండూరు మండలానికి చెందిన విద్యార్థులు సన్మానించారు. మండలంలోని మల్కాపూర్ శివాలయంలో ఆదివారం ఒగ్గుడోలు ప్రదర్శన ఇచ్చిన సంగెంకలాన్‌కు చెందిన మనోజ్, అరవింద్‌లను యాదవ సంఘం తాండూరు డివిజన్ అధ్యక్షుడు నాగారం జగదీశ్, ఉపాధ్యక్షుడు పూజారి పాండు తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు మల్లేశం, జినుగుర్తి నర్సింహులు దోమ భీమయ్య, గోపాల కృష్ణ, కిష్టప్ప, నర్సింహులు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు



ఘట్‌కేసర్‌లో దట్టంగా అలుముకున్న పొగమంచు

ఘట్‌కేసర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్‌లో సోమవారం దట్టమైన పొగమంచు వ్యాపించింది. ఉదయం ఆరున్నర గంటలకు ఉదయించాల్సిన భానుడు మంచు పొరలను చీల్చుకుంటు ఉదయం 9గంటలకు దర్శనమిచ్చాడు. పొగమంచు ప్రభావంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సివచ్చింది. సమీపంలో ఉన్న వాహనాలు సైతం కనిపించలేదు. ప్రస్తుత సీజన్‌లో నిత్యం రాత్రి సమయంలో మంచు కురుస్తున్నది. అప్పుడప్పుడు పొగమంచు కమ్ముకొని సూర్యోదయం ఆలస్యమవుతోంది. పొగమంచు వాహనదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది.

ఉత్సవాలకు ముస్తాబు

16 నుంచి హజ్రత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు

- మూడు రోజులపాటు నిర్వహణ
- పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు



విద్యుత్ దీపాలంకరణలో దర్గా ముఖద్వారం

కొత్తూర్, జనవరి 13:(ఆంధ్రజ్యోతి) రాష్ట్రంలో పేరు గాంచిన హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. కులమతాలకతీతంగా వేలాదిమంది భక్తులు దర్గాను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. దేశ, రాష్ట్ర స్థాయి నాయకులకు సైతం కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భావిస్తుంటారు. అయితే ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు కొనసాగే దర్గా ఉత్సవాలకు నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర రాజధానికి 45కిలోమీటర్ల దూరంలో కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో దర్గా ఉంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి దర్గాను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ముస్లింలే కాకుండా గిరిజన కుటుంబాలు ఎడ్లబండ్లపై తరలివచ్చి దర్గాలో పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకుంటారు. ముఖ్యంగా ఇక్కడ చిన్నారులకు తల వెంట్రుకలు తీయిస్తే ఎలాంటి వ్యాధులైనా నయమవుతాయని భక్తుల నమ్మకం.అయితే మరో రెండు రోజుల్లో ఉర్సు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో జేపీ దర్గాను విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

16 నుంచి ఉర్సు

దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 16నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు పేర్కొంది. 16న గంధోత్సవం, 17న దీపారాధన, 18న ఖత్మేఖురాన్‌తో ఉర్సు ఉత్సవాలు ముగింపు నిర్వహిస్తారు.

ప్రత్యేక బస్సులు

ఉత్సవాలను పురస్కరించుకొని హైద్రాబాద్‌లోని పలు డిపోల నుంచి జేపీ దర్గాకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రతి అర గంటకు అఫ్జల్‌గంజ్, చార్మినార్ ప్రాంతాల నుంచి బస్సులు నడుస్తాయని తెలిపారు.

భారీ బందోబస్తు

ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ పర్యవేక్షణలో ఏసీపీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జేపీ దర్గాలో మూడు రోజుల పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ నర్సింహ్మారావు తెలిపారు. 200మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

ఏసీపీ శ్రీనివాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

కొత్తూర్, జనవరి 13:(ఆంధ్రజ్యోతి) జేపీ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రశాంత వాతవారణంలో జరుపుకోవాలని శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. సోమవారం దర్గా ఆవరణలో స్థానిక ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఏసీపీ హాజరై మాట్లాడారు. ఉర్సు ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకుగాను భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా వక్ఫ్‌బోర్డు సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గంధోత్సవం రోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జారీ చేసిన పాస్‌లు ఉన్నవారికే దర్గాలోపలికి అనుతించబడునని తెలిపారు. పోలీసులు సూచించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలన్నారు. భక్తులకు ఏమైనా సమస్యలు తలెత్తితే దర్గాలో ఉన్న పోలీస్ కంట్రోలింగ్‌కు సమాచారం అందించాలని ఏసీపీ సూచించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్‌ఐలు శ్రీనివాస్, మురళీ గౌడ్, దర్గా సూపరింటెండెంట్ సత్తార్, ఆయా పార్టీల నాయకులు ఆగీర్ రవికుమార్, ఖాజాపాషా, గోపాల్‌నాయక్, రషీద్ పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



తాండూరు, జనవరి 13(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్నిపురస్కరించుకొని తాండూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ యేడాదంతా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగ పండి రైతులకు మేలు జరుగాలని ఆయన ఆకాంక్షించారు. ఇంటింటా భోగ, భాగ్యాలను నింపాలన్నారు.

అర్చకులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

కొడంగల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న అర్చకుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని దూప దీప నైవేద్య సంఘం జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థచారి కోరారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆలయాల్లో సేవలు అందిస్తున్న అర్చకులకు వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో దిక్కుతోచని స్థితిలో అర్చకులు ఉన్నార్కన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు.

పండక్కి ఊరెళ్తే జాగ్రత్త

మూడుచింతలపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్‌పేట్ పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాలకు వెళ్లే ప్రజలు పలు సూచనలు, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. ఊరికి వెళ్తే చుట్టు పక్కలవారికి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కాలనీలో అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

పండగ స్పెషల్ గేవర్

- తరాలు మారినా తరగని తీయదనం
- తాండూరులో సంక్రాంతికి ప్రత్యేకం
- ఆరు దశాబ్దాలుగా నోరూరిస్తున్న వంటకం



తాండూరు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తాండూరు పేరు వినగానే కందిపప్పు, బండరాళ్లు, భిన్న సంస్కృతులు గుర్తొస్తాయి. ఇవి మాత్రమే కాదండోయ్.. తాండూరులో మరో ప్రత్యేకత ఉంది. అదే నోరూరించే 'గేవర్'. ఆరు దశాబ్దాల నుంచి సంక్రాంతి పండుగకు ప్రత్యేక తీపి వంటకంగా గుర్తింపు పొందింది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు పర్సిల్ చేస్తారంటే ఈ వంటకం ఎంత ప్రత్యేకమైనదో అర్థం చేసుకోవచ్చు. సంక్రాంతి పండుగ పండుగకు స్పెషల్ వంటకంగా ఈ గేవర్‌ను తయారు చేస్తారు. ముఖ్యంగా శీతాకాలం మూడు నెలలు మాత్రమే గేవర్ తయారు చేయడానికి అనుకూలంగా ఉంటుందని, మిగతా కాలంలో తయారు చేయడానికి రాదని తయారీ దారులు ఆంధ్రజ్యోతికి వివరించారు. అదేవిధంగా గేవర్‌ను నెయ్యి, మైదా, పంచదార కలిపి తయారు చేస్తామని తెలిపారు.

'గేవర్' వంటకం వచ్చిందిలా..

నార్త్ ఇండియాలోని రాజస్థాన్ వంటకమైన గేవర్ తయారీని తాండూరు పట్టణానికి చెందిన హోటల్ యజమాని హన్మప్ప నేర్చుకొని తాండూరు ప్రాంత వాసులకు పరిచయం చేశారు. 60ఏళ్ల కిందట తాండూరు గంజ్‌లోని హన్మప్ప హోటల్‌లో గేవర్ విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఈ హోటల్‌తో పాటు ఇంటి వద్ద ఈవిక్రయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. హన్మప్ప మరణానంతరం తరతరాలుగా ఆయన కుటుంబం గేవర్ తయారీని ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు.

మూడు నెలలు డిమాండ్

డిసెంబరు నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు గేవర్ లభ్యమవుతుంది. డిసెంబర్ 31న కొత్త సంవత్సరం, మొదలుకొని సంక్రాంతి వరకు గేవర్ అమ్మకాలు జోరుగా ఉంటాయని తయారీదారులు వివరించారు. ఇంటి వద్ద ప్రత్యేకంగా తయారు చేసిన బట్టీలో గేవర్ తయారు చేస్తారు. గేవర్ కిలో రూ.400లకు చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉండే బంధువులు, కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా పార్సిల్‌ను తాండూరు నుంచి పంపిస్తారు.

చట్టాలపై అవగాహన అవసరం



బర్కత్‌పల్లిలో మాట్లాడుతున్న లీగల్ ఎడ్ కౌన్సిల్ ఎండీ గౌస్‌పాషా

పరిగి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ ఎడ్ కౌన్సిల్ ఎండీ గౌస్‌పాషా అన్నారు. మండలంలోని బర్కత్‌పల్లి గ్రామంలో సోమవారం చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన ఉంటే నేరాలకు దూరంగా ఉంటారని చెప్పారు. ఒకసారి చేసిన తప్పులను మరోసారి చేయకుండా ప్రయత్నించాలని సూచించారు. ఇరుపక్షాల మధ్య గొడవలు, కేసులు ఉంటే మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఏసమస్యకైనా మధ్యవర్తిత్వం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, కోర్టు సిబ్బంది రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాంబండ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ ఆలయంలో సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామికి కుంభాభిషేకం చేశారు. అన్నంతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా భోగి పండగ కావడంతో ఉదయం నుంచే స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పీరంపల్లి రాజు, రాములు, మండల గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్, ఇప్పయిపల్లి నర్సింహులు, సంజీవ్‌గౌడ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



వికారాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడల్లో రాణించాలని మద్గుల్ చిట్టంపల్లి కౌన్సిలర్ గోపాల్ అన్నారు.మద్గుల్ చిట్టంపల్లిలో సోమవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాది ప్రజా భరోసా ప్రభుత్వం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): తమ ప్రభుత్వం పేదలకు భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పేదల పార్టీగా అవతరించిన కాంగ్రెస్ పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తుందన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు సంక్రాంతి సందర్భంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం నాలుగు పథకాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పబ్లిక్‌లో ప్రచారం పొందేందుకే హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అనుచితంగా ప్రవరిస్తున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో రూ.21 వేల కోట్లు వృథా చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి సంవత్సరం రూ. 12వేలు చెల్లిస్తామన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇండ్ల పంపిణీలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు మంజూరు చేస్తామన్నారు. పేద జర్నలిస్టులకు కూడా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని ప్రకటించారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులను అందజేసి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు బాబర్‌అలీఖాన్, కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, వీరేషం, బాలరాజుగౌడ్, చెంది తిరుపతిరెడ్డి, వెంకట్‌రామ్ రెడ్డి, డంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సరదాగా పతంగి ఎగురవేసి..

నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఎమ్మెల్యే పతంగి ఎగురవేసి సరదాగా గడిపారు. సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ పట్టణంలో గాలిపటాలు ఎగురవేశారు. ఒక్కసారిగా తన బాల్యంలోకి వెళ్లినట్లు అనిపించిందని, 30 ఏండ్ల క్రితం తను పతంగులు ఎగురవేసిన ఘటనలను గుర్తు చేసుకున్నారు.

భారత సంస్కృతి ప్రపంచానికే ఆదర్శం

డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి




పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు



బహుమతులు అందజేస్తున్న గూడూరు స్వప్న,శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి

కడ్తాల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ గూడూరు బాస్కర్ రెడ్డి అన్నారు. యువతీ, యువకులు పాశ్చాత్య పోకడలు వీడి భాతీయ సంస్కృతి సంప్రదాయాలను, ఆచారాలను కాపాడుకోవాలన్నారు. సంకాంత్రి పండుగను పురస్కరించుకొని కడ్తాల మండల కేంద్రంలో సోమవారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి నారాయణ రెడ్డి స్మారకార్థం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అలరించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి స్వప్నకు రూ.10,116, రెండో బహుమతి శారదకు రూ.5116, మూడో బహుమతులు కావ్య, ప్రేమలత, సంతోషకు రూ.1,116 డాక్టర్ గూడూరు స్వప్నతో కలిసి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమన్నారు కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు జహంగీర్‌అలీ, సత్యం యాదవ్, లక్ష్మణాచారి, రాజేందర్‌గౌడ్, ఇమ్రాన్, యాదయ్య, జంగారెడ్డి, రాములు, జావేద్, రాజేశ్, రవి, బుచ్చయ్య, భానుకిరణ్, రాంచందర్ నాయక్, మహేందర్ రెడ్డి, మహేశ్, మల్లేశ్, ప్రసన్న, భారతి, శైలజ, మాధవి, భిక్షపతి, రాజు, నర్సింహ్మమూర్తి, రాజేశ్, మంకి శ్రీను, భానుకిరణ్, రాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ 'కులకచర్ల' కమిటీ ఎన్నిక



కులకచర్ల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొమ్ము శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా మొగులయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, రాజు, బాబు, కోశాధికారిగా హనుమంతు, బాలకృష్ణ, రాములు, బాబు, భాస్కర్, రాఘవేందర్, రాజశేఖర్, శ్రీను, సురేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, బ్లాక్‌టు అధ్యక్షుడు భరత్‌కుమార్ పాల్గొన్నారు.


కేశంపేటలో...


చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఇళ్ల ఎదుట భోగి మంటలు


ఇబ్రహీంపట్నం టౌన్ భాగ్యనగర్ కాలనీలో..

ఊరూరా సంక్రాంతి శోభ

జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు అంబురాన్నంటుతున్నాయి. ఊరూ వాడల్లో బంధువులతో సందడి నెలకొంది. భోగిని పురస్కరించుకొని ఆదివారం రాత్రి భోగి మంటలు కాల్చారు. సోమవారం ఇంటింటా పిండివంటలు జోరందుకున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా పతంగులతో సందడి చేశారు. మహిళలు వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి మురిసిపోయారు. పలు చోట్ల గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు.

\- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్


మొయినాబాద్: నక్కలపల్లిలో భోగి మంటలు


కొందుర్గులో భోగి పళ్లు


కందుకూరు: మహిళలు బహుమతులు ఇస్తున్న పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి


యాచారంలో ముగ్గుల పోటీలు

క్రైం కార్నర్

మంటల్లో పడి వ్యక్తి మృతి

మొయినాబాద్ రూరల్/మొయినాబాద్, జనవరి13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిలుకూరు గ్రామ పరిధిలో ఓ మద్యం దుకాణం వద్ద వ్యక్తి అనుమానస్పదస్థితిలో మృతి చెందిన ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరుకు చెందిన బ్యాగరి మల్లేష్(45) మద్యం దుకాణంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగానే ఆదివారం రాత్రి దుకాణం మూసివేసే సమయంలో పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని కాల్చివేసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మంటల్లో పడిపోయాడు. శరీరం మొత్తం కాలిపోయి మృతిచెందాడు. స్థానికులు కొందరు ఉదయం గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


మల్లేష్(ఫైల్)

సంక్రాంతి నుంచి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆమనగల్లు , జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి, పేదల శ్రేయస్సును కాంక్షించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలో కొత్తగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం నారాయణ రెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్, కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్‌బాబా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాభిష్టానికనుగుణంగా ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చెర్‌పర్సన్ యాట గీతానర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్, బీచ్యానాయక్, మానయ్య, ప్రభాకర్ రెడ్డి, భట్టు కిషన్ రెడ్డి, మాజీజడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్

IN THE COURT OF THE HON'BLE VII ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR
A.S.No.163 of 2023

Between:-
Mohammed Suleman
(died per LRs appellant no: 2 to 9)and others. ...Appellants.
and
Mohammed Ali
(died per LRs Respondents no.10 to 18/Plaintiffs No.10 to 18) and others. ...Respondents.

To,
17). Mohammed Khaja S/o. Late M. Burhan,
18). Mohammed Ghouse S/o. Late M. Burhan,
19). Mohammed Rafeeq S/o. Late M. Burhan,
26). Haneesa Begum W/o. Late Mohammed Khaleel,
27). Mohammad Akheel S/o. Late Mohammed Hameed,
28). Haji Begum D/o. Late Mohammed Hameed,
All are R/o. Malkapur village, Chevella Mandal, R.R.District.

Whereas the above named Appellants have filed the above Appeal against the Respondents, praying above Hon'ble Court to setting aside the Judgment and Decree in O.S.No.249 of 2007, on the file of the Hon'ble Senior Civil Judge, Vikarabad, Ranga Reddy District, dated 01-08-2023, thereby dismiss the Suit.

You the above named Respondents take notice that, the above case is posted on 31-01-2025 at 10.30 AM for your appearance and written statement if any, and if you failed to appear before the above Hon'ble Court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//
Counsel for the Appellants
KAMTALA SREENIVAS
Advocate
O/o. H.No.11-6-141,
Pochammabagh Colony, Saroornagar,
Hyderabad - 35, **Cell: 9440129813**

క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

మహేశ్వరం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని జి ల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి ఆకాంక్షించారు. మండ ల పరిధిలోని పెండ్యాల గ్రామంలో నవభారతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జైత్వారం నారాయణరెడ్డి, మదిలపురం ప్రేమలమ్మ జ్ఞాపకార్థం రాజశేఖర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి సౌజన్యంతో ప్రారంభమైన స్వామి వివేకానంద 23 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. వీరేందర్‌గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంకల్పబలం విజయానికి నాంది

తలకొండపల్లి , జనవరి 13 (ఆంధ్రజ్యోతి): లక్ష్యం ఉన్నతంగా ఉండి పట్టుదలతో ముందుకు సాగే వారు సునాయాసంగా విజయాన్ని చేరుకుంటారని ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు గుజ్జల మహేశ్ ఆధ్వర్యంలో సీపీఎన్ఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఆమనగల్లు ఎస్ఐ వెంకటేశ్, తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రతిఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ హరీశ్, నాయకులు చెన్నకేశవులు, శ్రీశైలం గౌడ్, సురేశ్, రాఘవేందర్, కురుమయ్య, గిరి, మధు, శ్రీనివాస్, రాజు, చెన్నకేశవ్, సాయినాథ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ఆమనగల్లు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్‌జోన్స్ జయంతి వేడుకలు ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్కిద్ద గ్రామంలో 75 మంది వృద్ధులు, వితంతువులకు లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ బండెల రామచంద్రారెడ్డి, సంఘ సేవకుడు కృష్ణారెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి గుజ్జరి నర్సింహ, పీఆర్‌వో ఎంఏ పాషా, జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్, కృష్ణారెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత

తలకొండపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. యువత, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. తలకొండపల్లి మండలం చెన్నంపల్లి గ్రామంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, లింగం గౌడ్, కృష్ణయ్య, శేఖర్‌రెడ్డి, అజీజ్, జంగయ్య, వెంకటయ్య, వెంకటేశ్, రాఘవేందర్, శ్రీకాంత్, రాజు, విజయ్, కిరణ్, రఘు, శివ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఆమనగల్లు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీలను కొప్పు మహేశ్ ప్రారంభించారు. క్రీడాకారులకు మహేశ్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ అశ్విన్‌కుమార్, కో-ఆర్డినేటర్ కొప్పు మహేశ్, నాయకులు భాస్కర్, కుమార్, రాము, శ్రీశైలం, నర్సింహ, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

19న పాలకవర్గ ప్రమాణ స్వీకారం

షాద్‌నగర్, జనవరి 13:(ఆంధ్రజ్యోతి) షాద్‌నగర్ గ్రేడ్ 1: గ్రంథాలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం చేయనుంది. పాలకవర్గానికి సంబంధించిన జాబితాను సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. పాలకవర్గం చెర్మన్‌గా కొప్పుల మదన్‌మోహన్‌రెడ్డి, వైస్ చెర్మన్‌గా నక్కా బాల్‌రాజ్ యాదవ్ నియమితులయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్, వైస్ చెర్మన్‌ల నియామకాన్ని పారదర్శకతతో చేపట్టామని తెలిపారు.

ఆటల్లో గెలుపోటములు సహజం



కొందుర్గు: వాలీబాల్ టోర్నీ విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

చౌదరిగూడ, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఆటల్లో గెలుపోటములు సహజమని, యువకులు క్రీడలతోపాటు ఉద్యోగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలిండియా 18వ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు హాజరయ్యారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 యేళ్లుగా కొందుర్గులో క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషమన్నారు. ఫైనల్ పోటీలో ఓపెన్ విభాగంలో విన్నర్ జట్టు హుబ్లీ రైల్వేస్ జట్టుకు నగదు రూ.50 వేలు, రన్నర్ టీం గ్రీన్ ఆర్మీ జట్టుకు రూ.25 వేలు, మూడో బహుమతి షాద్‌నగర్ బిన్ని రైస్‌మిల్ జట్టుకు రూ. 5వేలు, రూరల్ విభాగంలో విన్నర్ షాద్‌నగర్ మజీద్ జట్టుకు రూ.20 వేలు, షాద్‌నగర్, రన్నర్ పాపిరెడ్డి గూడ జట్టుకు రూ. 10వేలతోపాటు, మూడో బహుమతి రూ.5వేలతో పాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, నాయకులు రాజారామేశ్వర్‌రెడ్డి, గోపాల్, రవీందర్‌రెడ్డి, మానెయ్య, రాంచంద్రయ్య, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్, బాల్‌రాజ్, కీర్తిరాజు, రాజు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

ఇబ్రహీంపట్నం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): యువత చదువులతోపాటు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. ఇటీవల మృతి చెందిన ఉద్యోగ సంఘాల నాయకుడు నాగటి భాస్కర్ స్మారకార్థం మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో నిర్వహించిన క్రీడోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, సామాజిక రుగ్మతలు దూరం చేయడానికి యువత తమ వంతుగా కృషి చేయాల్సి ఉందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, యాచారం సీఐ నర్సింహరావు, ఎస్సై రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ నాగమణి, మాజీ సర్పంచులు చిలుకల బుగ్గరాములు, బీరప్ప, యాదగిరి, ప్యాక్స్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగటి నరేష్ పాల్గొన్నారు.


తులేకలాన్‌లో క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఏసీపీ కేపీవీ రాజు

గట్టిప్పలపల్లిని మండలం చేయాలి

తలకొండపల్లి , జనవరి 13 (ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పోరాటం ఉధృతం చేశారు. మండలంలోని గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరహార దీక్షలు సోమవారం 74వ రోజుకు చేరాయి. దీక్షల్లో జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా నిరసన ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే 11 కొత్త మండలాల్లో గట్టిప్పలపల్లిని చేర్చాలని జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు శరత్ చంద్ర, ఆంజనేయులు గౌడ్‌లు డిమాండ్ చేశారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. తొమ్మిది గ్రామ పంచాయతీలను కలిపి మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, హరికిషన్, మహేశ్, రాజు, శివ, రుతేశ్, నిరంజన్, బాలయ్య, సురేశ్, మల్లయ్య, శ్రీను, బుచ్చయ్య, మాణిక్యరెడ్డి, నర్సింహారెడ్డి, యాదయ్య, నర్సింహ, అనిల్ పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుల ఎన్నిక

షాబాద్/చేవెళ్ల/శంకర్‌పల్లి/మొయినాబాద్ రూరల్/మహేశ్వరం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): బీజేపీ మండలాధ్యక్షులను నియమించింది. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడిగా తిమ్మారెడ్డిగూడ గ్రామానికి చెందిన మద్దూరి మాణయ్య ఎన్నికయ్యారు. 20 ఏండ్లుగా స్వాధ్యాయ పరివార్‌లో పని చేసిన అనుభవం, ఆర్ఎస్ఎస్, రెండుసార్లు కిసాన్‌మోర్చా మండ ల అధ్యక్షుడిగా, ఓబీసీ జిల్లా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడిగా అనుభవం ఉన్న మాణయ్యను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడిగా అత్తెల్లి అనంతరెడ్డి నియమితులయ్యారు. చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన దేవుని శర్వలింగం బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. శంకర్‌పల్లి మండల అధ్యక్షురాలిగా గోపులారం గ్రామానికి చెందిన లీలావతిభయానంద్ ఎంపికయ్యారు. పార్టీ పెద్దల చేతుల మీదుగా ఆమె నియామకపత్రం అందుకున్నారు. మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా మదాపురం శ్రీకాంత్ నియమితులయ్యారు. మండల పరిధిలోని మూర్తుజగూడ గ్రామానికి చెందిన శ్రీకాంత్ దాదాపు ఎనిమిదేండ్లుగా బూత్ అధ్యక్షుడిగా పనిచేశాడు. నాలుగేళ్లు బీజేవైఎం మండలాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షునిగా మండలంలోని డబిల్ గూడ గ్రామానికి చెందిన తెల్లమల్ల యాదీష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.


మాణయ్య, షాబాద్ మండలాధ్యక్షుడు

మంద జగన్నాథ్ మృతికి నేతల సంతాపం


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు/షాద్‌నగర్/మహేశ్వరం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ, తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ మంద జగన్నాథ్ మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. సోమవారం హైదరాబాద్ చంపాపేటలోని ఆయన నివాసంలో జగన్నాథ్ భౌతికకాయాన్ని స్థానిక ఎంపీ డాక్టర్ మల్లు రవి, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు బాలాజీ సింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బక్కని రవి, తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆమనగల్లులో సంతాప కార్యక్రమం నిర్వహించారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

షాబాద్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కొండగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ నెల 17న షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించే రైతు ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. సోమవారం షాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ యువనేతలు పట్నం అవినాష్‌రెడ్డి, పట్లోళ్ల కార్తీక్‌రెడ్డితో కలిసి రైతు ధర్నా ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పతంగులపై కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

యాచారం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు జీవితంలో స్థిరపడి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి, మంతన్‌గౌరెల్లి, మల్కీజ్‌గూడ, మొండిగౌరెల్లి గ్రామాల్లో సంక్రాంతి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమాలలో సీఐ నర్సింహారావు, కొత్తపల్లిలో జగన్, విప్లవ్‌కుమార్, తాండ్ర రవీందర్, డేరంగుల శంకర్ ఉన్నారు.

సంబురాల సంక్రాంతి

(5వ పేజీ తరువాయి)

నీళ్లతో స్నానం చేశారు. ఆ తర్వాత కొత్త దుస్తువులు ధరించి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.

భోగి పండ్లతో చిన్నారులకు ఆశీర్వాదం

భోగి పండ్లు అంటే రేగు పండ్లు. సూర్యుడి రూపం రంగు పేరు కలిగిన రేగుపండ్లతో నాణేలు కలిపి పిల్లలపై పోసి ఆశీర్వదించారు. పిల్లలు కూడా ఎంతో సంబరంగా వేడుకలో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం మహిళలు బొమ్మల కొలువు నిర్వహించారు.

నోరూరించే పిండివంటలు

సంక్రాంతి అంటేనే ముందుగా అందరికీ గుర్తొచ్చేది పిండి వంటలు. ప్రతి ఇంటా సకినాలు, గారెలు, అరిసెలు వంటి రకరకాల పిండి వంటలను తయారు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు. బియ్యపు పిండితో కరకరలాడే సకినాలు తయారు చేశారు.

నేడు సంక్రాంతి.. రేపు కనుమ

సంక్రాంతిలో భాగంగా రెండో రోజు నిర్వహించుకునే పండగ సంక్రాంతి. క్రాంతి అనే పదానికి సంస్కృతంలో ముందుకు జరగడం అని అర్థం. సూర్యుడు మకర రాశిలోకి కదలడం వల్ల మకర సంక్రాంతి అని కూడా పిలుస్తారు. ఈ రోజు గాలి పటాలు ఎగురవేయడం, కోడి పందేలు కాయడం, మహిళలు ముగ్గులు వేయడం వంటి కార్యక్రమాలతో ప్రతీఒక్కరు బిజీగా ఉంటారు. ఈ పండగ రోజు ధాన్యం, వస్త్రాలు, నువ్వులు, దుంపలు, చెరుకు దానం చేస్తారు. కనుమను పశువుల పండుగగా పిలుస్తారు. పంటలు చేతికి అందడంతో తమకు సహాయ పడిన పశుపక్షాదులను పూజిస్తారు. పశువులను అందంగా అలంకరించి, వాటికి ఇష్టమైన దాణా పెట్టి పూజలు చేస్తారు. కనుమ రోజు కాకి కూడా బయటకు వెళ్లదనే సామెత ఉంది. ఈ రోజు ఎవరూ బయటకు రాకుండా పండగను ఆస్వాదిస్తారు.